


# ప్రజాజ్యోతి

ఖమ్మం

శుక్రవారం 5-4-2024 పేజీలు : 6


## పరస్పర సహకారం, సమన్వయంతోద అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా

- ఎథికల్ ఓటింగ్ ప్రాధాన్యంగా ప్రణాళికాయుత చర్యలు - ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్




# తెలంగాణలో ప్రజాపాలనే

- సుస్థిర ప్రభుత్వం కోసమే ఎంఎల్ఏ లను చేర్చుకుంటున్నాం

- దేశానికి తెలంగాణ మోడల్ - విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో కేసిఆర్ మాదిరి ఇష్టాను సారంగా పాలన చేయడం లేదని జవాబుదారి తనంతో పని చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు . ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నుంచి సహచర మంత్రులందరూ వారి వారి శాఖలకు సంబంధించి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుండి ఈ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం, పడగొడతామంటూ బిఆర్ఎస్, బిజెపి నేతలు మాట్లాడుతున్నారని ప్రభుత్వం పటిష్టంగా ఉంటే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవచ్చునన్న ప్రజాస్వామ్య స్ఫూర్తికి లోబడి బిఆర్ఎస్ లేదా ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం పదిలంగా ఉంటే పాలన పారదర్శకంగా సాగుతుందని అందు కోసమే ఇతరులు పార్టీలో చేరతానని వస్తున్నప్పుడు చేర్చుకుంటున్నామన్నారు. కేసిఆర్ మాదిరి ఇతర పార్టీలను బలహీనపర్చడం ద్వారా లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ భావించడం లేదని విక్రమార్క స్పష్టం చేశారు. కేసిఆర్ విమర్శలకు అర్థం పర్థం లేదని ముఖ్యమంత్రి కానీ తాను లేదా ఇతర మంత్రులు ఢిల్లీ వెల్లినప్పుడు రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు మంజూరు చేయిస్తున్నామని నిధులు సాధిస్తున్నామని కేసిఆర్ మాదిరి ఢిల్లీ వెళ్లి బీహార్ లేదా ఇతర రాజకీయ పార్టీల నేతలతో తాము మాట్లాడలేదని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని తాము భావిస్తున్నామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ భూమికి సంబంధించి అనుమతులు సాధించామని రిజనల్ రింగు రోడ్డుకు అనుమతులు సాధించడంతో పాటు నిధులు ఖర్చు చేసేవిధంగా అనుమతి పొందామని రిజనల్ రింగు రోడ్డు ఖర్చు కేంద్రమే భరించేవిధంగా ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి అంటూ కేసిఆర్ మాట్లాడడంలో అర్థం లేదని ఏ ప్రాజెక్టును ఆయన పూర్తి చేయక పోగా నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిందని యాదాద్రి పవర్ ప్రాజెక్టు ఒక్కసారిగా రూ.24 వేల కోట్ల నుంచి రూ.35 వేల కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. ప్రపంచం మొత్తం ఆధునీక పద్దతులను అనుసరిస్తుంటే కేసిఆర్ పురాతన పద్దతిని ఆలోచించి రాష్ట్రం పై భారం మోపారని ముడి పదార్థాలు దొరికే చోట కాకుండా ఇష్టానుసారంగా ప్రాజెక్టులనిర్మాణం జరగడం వల్ల ట్రాన్స్పోర్టు భారం రాష్ట్రం పై పడుతుందన్నారు. భద్రాద్రి ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులే తీసుకోలేని కేసిఆర్ మూడు నెలల కాంగ్రెస్ పాలనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు ఇష్టమైన ఒకట్రెండు శాఖలపై మాత్రమే రివ్యూ చేసేవాడని ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. తుక్కుగూడ బహిరంగ సభ ద్వారా తెలంగాణ మోడల్ను దేశానికి పరిచయం...

మిగతా 2లో...

# బీఆర్ఎస్ వాళ్ళు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు

-అన్నీ శాఖలను అధ:పాతాళానికి తొక్కారు - అప్పులను తీర్చుతూ సంక్షేమంను అందిస్తున్నాం

-మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తాం - దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది

- తుక్కుగూడకు లక్షలాదిగా తరలిరావాలి- ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి.**
పది సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా బీఆర్ఎస్ వాళ్ళు ఇప్పుడు వచ్చి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధజమెత్తారు. .గురువారం వీడియోస్ కాలనీలో ఉన్న తన క్యాంపు పక్కన షెడ్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి, కబ్జాలతో, పోలీసులతో తిరిగి అధికారంలోకి వస్తామన్న దురుద్దేశ్యంతో అధికారమదంతో కార్యకర్తలను, ప్రజలను హింసించి, భయపెట్టారు.

మిగతా 2లో...

కల్లూరు లో ఈ నెల 6 న జరిగే రైతు దీక్షను

## జయప్రదం చేయండి

కల్లూరులో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

బి అర్ ఎస్ ప్రారంబించిన అభివృద్ధి, సంక్షేమ పనులను కాంగ్రెస్ అడ్డుకోవడం సరైంది కాదు : మాజీ ఎమ్మెల్యే సండ్ర

మిగతా 6లో...



# పరస్పర సహకారం, సమన్వయంతోఅంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా

- డబ్బు, మద్యం, గంజాయి తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు
- ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల అధికారుల మధ్య మంచి సమన్వయం
- ఎథికల్ ఓటింగ్ ప్రాధాన్యంగా ప్రణాళికాయుత చర్యలు - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కృషిచేయడం జరుగుతోందని.. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి ప్రత్యేక చెక్‌పోస్టులతో నిఘాను పటిష్టం చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు తెలిపారు. గురువారం తిరువూరు, రాజుపేట శ్రీరస్తు కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్టీఆర్ జిల్లా, ఖమ్మం జిల్లాల అంతర్రాష్ట్ర సరిహద్దుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు జిల్లాల కలెక్టర్లు ఎస్. ఢిల్లీరావు, వి.పి.గౌతమ్, ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా టాటా, ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్‌తో పాటు సరిహద్దు నియోజకవర్గాల ఆర్వోలు, రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, రవాణా, ఐటీ, కమర్షియల్ ట్యాక్స్, జీఎస్టీ, అటవీ, బ్యాంకింగ్ తదితర శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు వెంబడి నగదు, మద్యం, గంజాయి, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో ఇప్పటికే తీసుకున్న చర్యలు, కొనసాగించాల్సిన చర్యలు, రెండు జిల్లాల మధ్య సమన్వయం, సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ ఎథికల్ ఓటింగ్‌తో పాటు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ఆ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రలోభాలకు తావులేని వాతావరణంలో ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. రెండు జిల్లాల డీఈవో, సీపీలతో పాటు వివిధ విభాగాల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సిటిజన్ ఫ్రెండ్లీగా ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. రాజుపేట అష్టలక్ష్మీ టెంపుల్ చెక్‌పోస్టు, గంపలగూడెం రాజవరం చెక్‌పోస్టు, నూతిపాడు చెక్‌పోస్టులతో పాటు అటువైపు ముత్తగూడెం, ఖాజీపురం చెక్‌పోస్టుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేసినట్లు వివరించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఎదురయ్యే సవాళ్లను రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎదుర్కొనున్నట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు (ఎఫ్ఎస్టీ), స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు (ఎస్ఎస్టీ) క్రియాశీలంగా పనిచేస్తున్నాయని.. రెండు జిల్లాల ఉన్నతాధికారులు, నోడల్ అధికారులు ఇదేవిధమైన సహకారాన్ని ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. జిల్లాకు మంచి సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు.

**సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి: సీపీ కాంతిరాణా టాటా**

ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా మాట్లాడుతూ డబ్బు, మద్యం వంటి వాటి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిలువరించేందుకు ఖమ్మం జిల్లా అధికారుల సహాయ సహకారాలతో సరిహద్దు గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. పోలీస్, సెబ్, రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల మధ్య సమన్వయానికి ప్రత్యేక సమాచార మార్పిడి ఏర్పాట్లు చేయడం జరిగిందని.. ప్రస్తుతమున్న చెక్‌పోస్టుల వద్ద నిఘాతో పాటు వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యంతో పాటు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరం మేరకు అదనపు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయనున్నామని.. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు సీపీ కాంతిరాణా టాటా వెల్లడించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ జిల్లా నుంచి అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం, సమాచార మార్పిడి, డ్రై డే, ఎన్‌ఫోర్స్‌మెంటు తదితరాల్లో మంచి సహకారం లభించిందని.. ఇదే రకమైన సహకారాన్ని ఈ ఎన్నికల సమయంలో ఎన్టీఆర్ జిల్లాకు అందించడం జరుగుతుందని తెలిపారు. రెండు జిల్లాల మధ్య పరస్పర సహకారానికి ఈ సమావేశం మంచి వేదిక అని ఖమ్మం కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. ఖమ్మం సీపీ సునీల్ దత్ మాట్లాడుతూ ధన బలం, కండ బలం రహిత శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని.. సరిహద్దు వెంబడి నిఘా విషయంలో రెండు జిల్లాల మధ్య పటిష్ట సమన్వయం ఉన్నట్లు తెలిపారు. స్థానిక అధికారుల సహకారంతో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. డబ్బు, మద్యం, గంజాయి వంటి అక్రమ రవాణాను నిలువరించేందుకు ప్రధాన రహదారులతో పాటు డొంక రూట్ల పైనా దృష్టిసారిస్తున్నట్లు ఖమ్మం సీపీ సునీల్ దత్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాకు సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ సునీల్ దత్‌లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటాలు సత్కరించారు. సమావేశంలో తిరువూరు ఆర్డీవో కె.మాధవి, నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, ఖమ్మం అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ నోడల్ అధికారి ఎం.కృష్ణమూర్తినాయుడు, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, రెండు జిల్లాల పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, ఎన్నికల వ్యయం, రవాణా తదితర విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికను వేధించిన వ్యక్తి అరెస్టు

శాయంపేట ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి: ప్రేమ పేరుతో మైనర్ బాలిక వెంటపడి వేధించిన వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మండలంలోని కొప్పుల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొప్పుల గ్రామానికి చెందిన పసుల శివరాజ్ గత నెల రోజుల నుండి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. అదే క్రమంలో మంగళవారం సాయంత్రం బాధితురాలు కిరణం షాపుకు వెళ్లి వస్తుండగా అదే అదునుగా చూసి మైనర్ బాలికను వేధించగా ఈ విషయం బాధితురాలు తన తల్లిదండ్రులకు చెప్పడంతో బుధవారం శివరాజ్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ఎస్సై వివరాలు తెలుసుకొని తనపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ కు తరలించామని తెలిపారు.

# తెలంగాణలో ప్రజాపాలనే

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలపై హామీ ఇచ్చామని వాటిని నెరవేర్చామని మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కూడా హామీల అమలు, ఉపాధి వనరులు తదితర విషయాల ద్వారా లబ్ధి పొందవచ్చునని భట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలు పది స్థానాల్లో తొమ్మిదింటిలో కాంగ్రెస్ ను గెలిపించారని మరో సారి పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్థిక, సహజ, మానవ వనరులను ఉపయోగించుకుని రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కరువు కాంగ్రెస్ పార్టీ తెచ్చింది కాదని డిసెంబరు అధికారంలో చేపట్టినప్పుడు రాష్ట్రంలో పరిస్థితి ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసునని ప్రాజెక్టులలో చుక్కనీరు లేదని ఇప్పుడు తాగునీరు, సాగు నీటి ఎద్దడికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదని ఆ పాపం బిఆర్ఎస్ దేనన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో 12 నుంచి 14 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, వెంకటేశ్వరరావు తదితర పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వాళ్ళు...

(మొదటిపేజీ తరువాయి)



కానీ మీ శక్తిసామర్థ్యాల ముందు, పట్టుదల ముందు వారి ఆశలు పటాపంచలు అయ్యాయని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. వాళ్ళు చేసిన అప్పులు, దానికి వడ్డీలు కట్టడానికే సరిపోతుందని, అయినా హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మా 120 రోజుల పాలనను చూసిదేశమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అందుకని మనం ఇచ్చిన గ్యారెంటీలనే దేశమంతా అమలు చేసేందుకు రాహుల్గాంధీ, ఖర్గే, ప్రియాంకాగాంధీలు శనివారం తుక్కుగూడలోని రాజీవ్ ప్రాంగణానికి వస్తున్నారని అన్నారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పరిపాలనను అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిదిద్దుకుంటూనే సంక్షేమపాలనను అందిస్తామన్నారు. అన్నీచోట్ల పంటలు కోతకు వచ్చాయని, ఖమ్మం జిల్లాలో నీరులేక పంట ఎక్కడా ఎండిపోలేదన్నారు. భూగర్భజలాలపైనే రైతులు ఆధారపడుతున్నారని ఒక్క సెకన్ కూడా కరెంట్ పోకుండా రోజుకు రూ. 50కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలో కరెంట్ ఇస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లకోసం బీఆర్ఎస్ వాళ్ళు నీళ్ళ రాజకీయం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధిచెపితే అది సరిపోలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి వస్తున్నారని మంత్రి ఎద్దేవ చేశారు. ఒక్క సీటు కూడా మీకు రానివ్వమని బీఆర్ఎస్ నేతలకు మంత్రి తుమ్మల సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ. తుక్కుగూడ జనజాతర సభకు పెద్ద ఎత్తున తరలిరావాలనిపిలుపునిచ్చారు ఈ సమావేశంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య. కార్పొరేటర్లు లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, సాధు రమేష్రెడ్డి, మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, మల్లీ జగన్. మల్లీ వెంకటేశ్వర్లు. గజ్జల లక్ష్మి. పాకాల పాటి విజయనిర్మల. లకావత్ సైదులు. పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా వద్దిరాజు ప్రమాణస్వీకారం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి
రాజ్యసభ సభ్యులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ప్రమాణస్వీకారం చేశారు.పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం ఉదయం ఆయన చేత ఉప రాష్ట్రపతి,రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధనఖర్ ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ ధనఖర్,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పీయూష్ గోయల్, రాజ్యసభ సభ్యులు పలువురు రవిచంద్రకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లీం ఐక్య సంఘం ఆధ్వర్యం లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



బోనకల్,ఏప్రిల్ 04, (ప్రజాజ్యోతి: మండల కేంద్రములో కొత్త మజీద్ ప్రాంగణం నందు పవిత్ర రంజాన్ మాసంలో ఈద్ – ఉల్ – ఫితర్ పండుగ సందర్భంగ ముస్లీం ఐక్య సంఘం ఆధ్వర్యం లో 300 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గల ముస్లింలందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా,గౌసుద్దీన్, జానిమియ,గాలిబ్ ,ఖాదర్, చాంద్ పాషా,దస్తగిరి, షాజహాన్,రఫీ, మౌలాలి,బాబు, మధార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



బోనకల్, ఏప్రిల్ 04, (ప్రజా జ్యోతి:మండల పరిధిలోని రావినూతల, ముష్టికుంట్ల గ్రామాలలోని రైతులకు బోనకల్ రైతు వేదిక నందు ప్రతి మంగళవారం 'రైతు నేస్తం' పేరిట నిర్వహించే దృశ్యశ్రవణ (వీడియో కాన్ఫరెన్స్) సేవలపై వ్యవసాయ విస్తరణ అధికారులు ధారగాణి కళ్యాణి, మరీదు త్రివేణి రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు, రైతులకు క్షేత్రస్థాయిలో వివిధ పంటలలో ఏదురున్నే సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారని చెప్పారు.డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో రైతులకు వివిధ పంటల యాజమాన్యం, చీడపీడల నివారణ, సమగ్ర పోషక యాజమాన్యం, నీటి యాజమాన్యం, కోత సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు, వాతావరణ పరిస్థితులు గురించి తగు సమాచారం ముఖ్య శాస్త్రవేత్తల ద్వారా రైతులకు నేరుగా తెలియజేయడం జరుగుతుంది.రైతులందరు బోనకల్ రైతు వేదిక నందు ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా కళాశాల వార్షికోత్సవ వేడుక



కొణిజర్ల ఎప్రిల్ 04 ప్రజాజ్యోతి
మండల పరిధిలోని స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .గంటా రమేష్ ఫార్మర్ ప్రొఫెసర్ కాకతీయ యూనివర్సిటీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి గంటా రమేష్ ప్రిన్సిపాల్, కన్వీనర్లు మరియు ఇతర అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. అనంతరం కళాశాల చైర్మన్ శ్రీ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల జీవితం అనేది చాలా అమూల్యమైనది అని, ఎన్నో అనుభవాలు మధురానుభూతులు స్నేహితులను ఇస్తుంది అన్నారు. విద్యార్థులు అందరూ జీవితానికి అవసరమైన పాఠాలను నేర్పిస్తుంది అన్నారు. విద్యార్థులు అందరూ జీవితం యొక్క విలువను తెలుసుకొని దానికి కావలసిన విషయాలను పెంపొందించుకోవాలి అన్నారు. మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉద్యోగాలతో కళాశాల నుంచి బయటకు వెళ్లాలన్నారు. కళాశాలలో విద్యకు మరియు వికాసానికి కావలసిన అన్ని వసతులను సమకూర్చిన్నామన్నారు. ఇటీవల విడుదల చేసిన జెఎన్టియు ఫలితాల్లో తమ విద్యార్థులు మంచి ర్యాంకు సాధించారు అన్నారు, తమ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో చాలామంది విద్యార్థులు మంచి, మంచి సంస్థలలో ఉద్యోగాలు సంపాదించారు అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి భావిభారత పౌరులుగా తీర్చి విధానంలో తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని ముఖ్యంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు. అనంతరం గంటా రమేష్ గారు మాట్లాడుతూ విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యతో పాటు విజ్ఞానాన్ని ఇస్తూ ఉత్తమ ఫలితాలను రాబట్టడంలో ముందు వరుసలో ఉన్నది అనటానికి ఎలాంటి సందేహం లేదు అన్నారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకుని జీవితంలో సక్సెస్ సాధించాలి అని చెప్పారు.విద్యార్థులకు తన శుభాకాంక్షలను తెలియజేశారు. కళాశాల వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి తన శుభాకాంక్షలను విద్యార్థులకు తెలియజేశారు, ఇదే ఉత్సాహంతో విద్యార్థులు ఎక్కడ మిక్స్ లో చూపించి ఇంకా మంచి ఫలితాలను రాబట్టి, మంచి ఉద్యోగాలు సంపాదించి కళాశాలకి తమ పేరెంట్స్ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలి అని తెలియజేశారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు క్రీడలు నిర్వహించారు, క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, పాటలతో డాన్సులతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ హేమచంద్ర హాజరై తన గాత్రంతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. జాన్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. చిన్నయ్య, డీన్ ఎక్కడ మిక్స్ డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ ఆయుష తరుణం కోకన్వీనర్ వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ విపి గౌతం

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలంలోని హనుమతాండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కవాలివాడ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరువంచ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముగ్గు వెంకటాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు అవసరం ఉన్నచోట పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం



వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మండల తహసీల్దార్ సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

మధిర ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి
ఈ నెల 6 వ తారీఖున రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర సభను విజయవంతం చేయండి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన జాతర భహిరంగ సభలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు అందించనున్నారు అని, ఈ భహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే , రాహుల్ గాంధీ హాజరు అవుతారు అని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల




మేనిఫెస్టో విడుదల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ భహిరంగ సభకు దేశం ఆశ్చర్యపోయేలా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించుకుని కాంగ్రెస్ శ్రేణులు అంతా కథం తొక్కుతూ పెద్ద యెత్తున తరలి వచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు

# పెసర పంట పరిశీలించిన వ్యవసాయ అధికారి బాలాజీ

**కొణిజర్ల ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి**
కొణిజర్ల మండల పరిధిలోని సింగరాయపాలెం గ్రామం లో వ్యవసాయ అధికారి బాలాజీ పెసర పంటను పరిశీలించారు. కొణిజర్ల మండలం కపరాలు పంట పెసర వేసి మంచి దిగుబడులు పొంది.జిల్లాకే ఆదర్శం గా నిలిచారు అని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కొణిజర్ల రైతులు వానకాలం పెసరా, మినుములు వేసి రెండో పంట గా మొక్కజొన్న వేసే వారు అని. ఈ సంవత్సరం ఎన్ఎస్పి నీళ్లు రాకపోయినా పెసర వేసి మంచి దిగుబడులు పొందుతున్నారు, జిల్లాలో లోనే అత్యధికంగా అపారాలు పండించే మండలం అంటే కొణిజర్ల అని చెప్పుకొనే విదంగా రైతులకు పెసర పండించారు అని వివరించారు. కొణిజర్ల మండలం లో సుమారుగా 1500 ఎకరాలు వరకు పెసర వేసినారు , జిల్లాలో అన్నీ మండలాలలో పెసర విత్తనాలకు %ూ% సీడ్ ఖమ్మం, లేదా ప్రవేట్ డీలర్స్ దెగ్గర విత్తనాలు కొంటారు కానీ కొణిజర్ల మండలం లో రైతులు రైతు నుండి ఇంకొక రైతు కొనుకుంటారు అని. దీని వలనా అమ్మే రైతుకు కూడా మంచి లాభం వస్తుంది, కొన్న రైతుకు కూడా మంచి విత్తనాలు కొనుకున్నట్టు ఉంటుంది వివారించారు. మండలం లో 60% రైతులు విత్తనాలు ఒక రైతు నుండి ఇంకొక రైతు కొనుకుంటారు, పెసర కు పెట్టుబడి కూడా చాలా తక్కువ అవుతుంది..ఒక ఎకరాకు పెట్టుబడి సుమారుగా 9000 అవుతుంది... ఒక ఎకరాకు దిగుబడి 5 నుండి 7 క్యూంటాల్ వరకు దిగుబడులు వస్తున్నాయి, ఒక రైతుకు 5 క్యూంటాల్ వచ్చిన ఇప్పుడు మార్కెట్ లో ఒక క్యూంటాల్ పెసర 7800వరకు వుంది, అంటే ఒక రైతుకు పెట్టుబడి 9000 పోయిన ఎకరాకు 30000 నికర ఆదాయం మిగిలింది..80 నుండి 100 రోజులలో తక్కువ పెట్టుబడి తో మంచి లాభం చేకూరే పంట అంటే ఒక్క పెసర మాత్రమే, ఇప్పుడు వున్నా వాతావరణం పరిస్తులలో పంట మార్పిడిలో మంచి దిగుబడులు వచ్చే పంట ఒక్క పెసర మాత్రమే, అందుకే రైతులు వానాకాలం ప్రతి ని కూడా పక్కన పెట్టి పెసర వేశారు, మళ్ళీ వానకాలం వేసిన పెసర విత్తనాలు మళ్ళీ వేసంగి కి ఉంచాకొని మళ్ళీ తోట రైతులకు విత్తనాలు అమ్ముకొని మళ్ళీ ఆదాయం పోదు తున్నారు, అందుకే కొణిజర్ల రైతులు పెసర పంట వేసి జిల్లాకు ఆదర్శం గా నిలిచారు, ఇప్పుడు వున్నా పరిస్తులలో అపరాలు కి మంది డిమాండ్ వున్నా కూడా కొంత మంది రైతులు వానిధ్య పంటలకు మొగ్గు చూపి అధిక పెట్టుబడులు పెట్టి, దిగుబడులు రాక ఇబంది పడ్డ రైతులు వున్నారు.కానీ పెసర వేసినాక తక్కువ పెట్టుబడి తో మంచి దెగుబడులు పొందుతున్నారు, ఖమ్మం జిల్లాలో మొత్తం 8800 ఎకరాలు పెసర వేస్తే ఒక్క కొణిజర్ల లోనే 1500 ఎకరాలు పెసర వేసి పంట మంచి దిగుబడులు పొంది జిల్లాకే ఆదర్శం గా నిలిచారు అని వివరించారు.



# మున్సిపాలిటీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన కమిషనర్ వేణు



వైరా, ఏప్రిల్ 04 ( ప్రజాజ్యోతి) : వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ కార్మికులకు కమిషనర్ వేణు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ తాగడం ఎంతో మంచిదని ,ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా కార్మికులకు ముందస్తు జాగ్రత్తగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది అని వేణు తెలిపారు .పారిశుద్ధ కార్మికులు , ఇతర కార్మికులు ఎక్కడైనా పని చేసేటప్పుడు ఎండ వల్ల ఏమని ఇబ్బంది కలిగిన వెంటనే పక్కకు కూర్చొని ఆఫీస్ వద్దకు రావాలని ఆయన సూచించారు. ఎండల మండుతున్న నేపథ్యంలో ఆరోగ్యాల పట్ల జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాలిటీ వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి**
జిల్లాలో త్రాగునీటి సరఫరాకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో త్రాగునీటి సరఫరాపై ఇర్రిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు రోజువారి గ్రామాల సందర్శన చేయాలన్నారు. స్థానిక ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులతో త్రాగునీటి సమస్యలపై చర్చించి, ఎక్కడైనా సమస్యలు ఉన్నచో, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో లీకేజీలు గుర్తిస్తే, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి, వెంటనే నియంత్రించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఇ లు మండల స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట వ్యవసాయ బావులు, స్థానిక నీటి వనరులు అద్దెకు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు చెందిన 600 వాటర్ ట్యా%శీ%కర్లు అందుబాటులో ఉన్నట్లు, నీటి సరఫరా కు వీటిని అవసరమున్నచోట వినియోగించాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ లు శుభ్రపరచి, క్లోరినేషన్ చేయాలని, త్రాగునీరు సరఫరాపై నే కాక, శుద్ధమైన, సురక్షితమైన నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. గ్రిడ్ లో కావాల్సిన సామాగ్రి స్టాక్ పెట్టుకోవాలని, సామాగ్రి లేక నీటి సరఫరాపై అడ్డంకులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతమున్న బోర్ల ఫ్లషింగ్ చేసుకోవడం, పనిచేయని వాటి మరమ్మతులు చేయడం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడ త్రాగునీటి సరఫరాపై ఫిర్యాదు అందిన అధికారులు వెంటనే స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. సమీక్ష లో మండలం వారిగా త్రాగునీటి వనరులు, సరఫరా, సమస్యలు, పరిష్కారం పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిను జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి**
ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 30 ఫిర్యాదులు రాగా, పరిష్కరించినట్లు, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 40 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎపిక్ కార్డులకు సంబంధించి 12, ఫారం-6 కు సంబంధించి 10, ఫారం-8 కు సంబంధించి 15, ఫారం-18 కు సంబంధించి 2, ఇతరాలు 1 ఉన్నట్లు వారు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్ట్, స్ట్రాంగ్ రూమ్ లపై నిఘా పెట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద ప్రభుత్వ వాహనాలు, పోలీస్, అంబులెన్స్, అభ్యర్థుల, రాజకీయ పార్టీ ప్రతినిధుల వాహనాలు తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.



# అంతరాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి**
చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రఘు, కల్లూరు మండల తహశీల్దారు సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్ అధికారులు, తదితరులు ఉన్నారు.



## వెంకట రామమ్మకు నివాళులర్పించిన ప్రముఖులు

**కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి వెంకటరామమ్మ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆమె దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బానోతు దేవదానాయక్, తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు ముత్యాల సత్యనారాయణ, బానోతు రామ్మూర్తి, అజ్మీర వీరన్న, మండే పూడి వెంకటయ్య, మండేపూడి నాగయ్య, కొల్లి కోటేశ్వరరావులు వెంకటరామమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి మాజీ ఉపసర్పంచ్ వల్లభనేని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు, దుగ్గినేని రామారావు, సాయిని తిరుపతిరావు, యువజన నాయకులు బాదోత్ కోటి, గుగులోత్ హారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సందర్శించిన డిఆర్డిఓ ఏపీ డి శ్రీదేవి

**కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండల పరిధి లోని పోలంపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను గురువారం ఏపీ డి శ్రీదేవి సందర్శించి పలు సూచనలు సలహాలను అందజేసినారు. ఎండా కాలం దృష్ట్యా ఉపాధి హామీ పనులకు కూలీలకు రోజుకి 300 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఏ జి వసంత్, ఎఫ్ ఏ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను

### ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి.బొర్రా రాజశేఖర్

**కారేపల్లి, ఏప్రిల్ 4, ప్రజాజ్యోతి:**



సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందినబాణోతు వీరభద్రమ్ కూతురు నందిత, కుమార్ వివాహం గురువారం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిఏ తుంబురు దయాకర్ రెడ్డి.మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ హాజరై నూతన వధువులను ఆశీర్వదించారు. పేరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండారి నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోతు దేవలనాయకు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు,మల్లెల నాగేశ్వర్ రావు,భాగ్యనగర్ ఏం.పి. టీ. సి.ఈశ్వరి నందరాజ్,గుగులోత్ శ్రీన,అజ్మీర నరేష్, గణపరపులక్ష్మి నారాయణ, హెమ లా నాయక్, షేరు,మల్లేష్, తొగర.శ్రీను,ధోనీ,కిషన్,సురేష్,మధ్యనపు సుధాకర్, వీరన్న,కిరణ్, దిలీప్,శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దశరథ్ నాయక్



**తల్లాడ, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** నూతన దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ గురువారం ఆశీర్వదించారు. భూక్యా నామీయ, పాతీలీ బాయి, రమేష్ నాయక్, శ్రీ శివాని బాయి, బానోతు నాగేశ్వరావు నాయక్. పద్మ బాయి కుమార్తె. నిహారిక నాగేందర్. పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేలోత్ కృష్ణ నాయక్, గ్రామ అధ్యక్షుడు శీను నాయక్, మాజీ సర్పంచ్ లింగయ్య నాయక్, అమర్ సింగ్ నాయక్, బోడు నాయక్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని యువకుడు మృతి

**బోనకల్, ఏప్రిల్ 04, ప్రజాజ్యోతి:**



బోనకల్ గ్రామానికి చెందిన బండి యాకోబు రెండవ కుమారుడు బండి సురేష్ బుధవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో బోనకల్ మండల కేంద్రంలో గల రైల్వే లైన్ పట్టాలపై ఫోన్ మాట్లాడుతూ దాటుతుండగా అదే సమయంలో అతివేగంతో సికింద్రాబాద్ నుంచి విజయవాడ వైపు వేటున్న శాతవాహన ఎక్స్ప్రెస్ రైలు బండి సురేష్ ను ఢీ కొట్టడంతో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.శాతవాహన రైలు డ్రైవర్ స్థానిక రైల్వే మాస్టర్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.రైల్వే అధికారులు వెంటనే బండి సురేష్ ను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద వార్త తెలియగానే సురేష్ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సురేష్ కు స్థానికంగా బోనకల్ మండల కేంద్రంలో అనేకమంది మిత్రులు ఉన్నారు.సురేష్ ఎప్పుడు అందరితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడని, ఈ పిడుగు లాంటి వార్త అందరిని విషాదంలో ముంచిందిని పలువురు స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

**బోనకల్, ఏప్రిల్04, ప్రజాజ్యోతి:**



మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఏసుపోగు వెంకటేశ్వర్లు ప్రథమ కుమారుడు ఏసుపోగు రాము,రాణిల వివాహ వేడుకకు గురువారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య మాజీ వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు సిపిఎం సీనియర్ నాయకులు కళ్యాణపు బుచ్చయ్య శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, పుచ్చకాయల వల్లరాజు,తమ్మరపు లక్ష్మణ్ పోలూరునాగేశ్వరరావు( గాంధీ)ఇరుగు రమేష్,ఆదూరి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిజిపిఎ మండల నూతన కమిటీ ఎన్నిక

### మండల అధ్యక్షులుగా కట్టకూరి ఉమారావు

**ముదిగొండ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి)**



తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఎ) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల నూతన కమిటిని ముదిగొండలో గురువారం ఎన్నుకున్నారు. టిజిపిఎ మండల నూతన అధ్యక్షులుగా కట్టకూరి ఉమారావు(ముది గొండ),ప్రధాన కార్యదర్శిగా ఇరుకు ఉపేందర్ (ముదిగొండ), ఉపాధ్యక్షులుగా బంక అరుణ (వెంకటాపురం),చింతల నాగేశ్వరరావు (వెంకటాపురం),సహాయ కార్యదర్శులుగా కట్టకూరి ఉపేందర్ (ముదిగొండ) బంక రమ(వెంకటాపురం) ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా టిజిపిఎ మండల అధ్యక్షులు ఎన్నికైన కట్టకూరు ఉమారావు మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు టిజిపిఎ జిల్లా, రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టిజిపిఎను బలోపేతం చేస్తూ గ్రామ శాఖలను ఏర్పాటు చేస్తానని ఉమారావు పేర్కొన్నారు.

## 3వ రోజు మజ్జిగ పంపిణీ చేసిన డాక్టర్ మాగంటి ప్రభాకర్ రావు

**కల్లూరు ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):**



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మాగంటి ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా కల్లూరు బస్టాండ్ లో 300 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజులకు మందు,విందులు చేసుకుంటూ ఆరోగ్యానికి హాని కలిగించుకోవడం కంటే ఇలా ఆర్టీసీ సిబ్బంది,300 మంది ప్రయాణికులకు చల్లటి మజ్జిగ అందించడమే నాకు ఆనందంగా ఉందని వారన్నారు.చిన్నప్పటి నుంచి నాకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అంటే చాలా సంతోషంగా ఉంటుందని ఈ అవకాశం గురువారం నా జన్మదినం సందర్భంగా అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు.ప్రయాణికులు అందరూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రోత్సహించిన కుటుంబ సభ్యులను అభినందించారు.

## ఉపాధిహామీ మెడికల్ కిట్లు పంపిణీ చేసిన ఎంపీడీవో చంద్ర మౌళి



**తల్లాడ, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల సెక్రెటరీలకు గురువారం ఎంపీడీవో చంద్ర మౌళి మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలకు మెడికల్ కిట్లను అందించాలని సూచించారు. ఎండా వేడిమిని తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, అవసరమైతే మెడికల్ కిట్లను పంపిణీ చేయాలన్నారు. తొలుత కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి హామీ పథకం అమలు తీరుపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కొండపల్లి శ్రీదేవి, ఏపీవో కోటయ్య, కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పువ్వాడ ఉదయ నగర్ సర్వే నెంబర్ 192 లో భూదందాలు

**- ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ : - 2009లో మరియు 2017లో ఒకే ప్లాట్ నెంబర్ 253 తో జారీ చేసిన పట్టా :**

**- జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి :**




**ఖమ్మం ఏప్రిల్ 4 ప్రజాజ్యోతి.** గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని , దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి , దోషులకు శిక్షిస్తామని , ఆ భూములను స్వాధీనం చేసుకొని , నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం , జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం , అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి , షాడో మంత్రిగా పేరుగాంచారని , ఇలా అనేక ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్ను సన లో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి, ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని,

నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ , వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు. 2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253 తో , సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా , ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాసిల్దార్ తో పాటు ఎంపీడీవోలు , ఆర్డీవోలు , సీ పీ, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ , ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా , సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్ర మాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి , వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా, వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి , స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి , న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో - కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు లో ఈ నెల 6 న జరిగే రైతు దీక్ష ను జయప్రదం చేయండి

**కల్లూరులో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**బి అర్ ఎస్ ప్రారంబించిన అభివృద్ధి, సంక్షేమ పనులను కాంగ్రెస్ అడ్డుకోవడం సరైంది కాదు : మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**కల్లూరు ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి) :** బిఅర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు బొప్పన రామారావు నివాస గృహంలో జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య దొరణికి వ్యతిరేకంగా, రైతులు పడుతున్న ఇబ్బందులు,సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 న కల్లూరు లో నియోజకవర్గ స్థాయిలో చేపట్టనున్న రైతు దీక్షను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.బి అర్ ఎస్ ప్రభుత్వంలో ప్రారంబించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాకుండా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని విమర్శించారు. గత బి అర్.ఎస్ ప్రభుత్వంలో మాజీ సిఎం కేసీఅర్ 15 రోజుల్లో రైతు బందు అన్ని స్థాయిల్లో రైతులకు పూర్తిగా పంపిణీ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాలుగు నెలలు కావస్తున్నా నేటికీ 5 ఏకారాల్లోపు రైతులకు కూడా రైతు బందు పూర్తిగా అందలేదని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పేరుకు ప్రారంబించారే తప్ప ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు పూర్తి స్థాయిలో ప్రారంభించలేదని అన్నారు.అలా చేయడం వల్ల కష్టపడి పండించిన పంటను రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తద్వారా ప్రభుత్వం ద్వారా అందవలసిన పండించిన పంటకు గిట్టుబాటు ధర అందటం లేదని విమర్శించారు.పేదింటి ఆడపడుచులకు ఉపయోగపడే కళ్యాణ లక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తాం అన్నారు.కానీ ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీ అర్ ఎస్ అభ్యర్థిగా నామ నాగేశ్వర రావు పోటీలో ఉంటున్నారని జిల్లా లో వారి గెలుపుకు బి అర్ ఎస్ నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మేకల మందపై కుక్కల దాడి 38 మేకలు మృతి

**గత మూడు రోజుల క్రితం.. ఆరు గొర్రెపోతుల మృతి**

**దిక్కుతోచని స్థితిలో రోధిస్తున్న మేకల కాపరి కొమ్ము వెంకన్న**

**5 లక్షల రూపాయల వరకు నష్టపోయామంటూ విలపిస్తున్న మేకల కాపరి**



తిరుమలాయపాలెం, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి : వీధి కుక్కలు గొర్రెల మందపై స్వైరవిహారం చేసి మేకల మందపై కుక్కలు దాడి చేసి 38 మేకలను చంపేసిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొమ్ము వెంకన్న కు చెందిన మేకల మంద పై వీధి కుక్కలు సాయంత్రం సమయాన దాడి చేసి కొరికి చంపినాయని ఈ ఘటనలో 38 మేకలు మృతి చెందాయని, మృతి చెందిన మేకల విలువ నాలుగు లక్షల రూపాయలకు పైగా ఉంటాయని, బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బతుకు తెరువు కోసం అప్పు చేసి మేకలను కొనుక్కొని జీవనం సాగిస్తున్న వెంకన్న ఐదు లక్షల రూపాయలు విలువచేసే మేకలు మృతి చెందాయని రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. జీవనాధారం కోసం మేకలపై ఆధారపడి అతనికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత మూడు రోజుల క్రితం అదే గ్రామంలో పచ్చిపాల నాగయ్య అనే పశువుల కాపరికి చెందిన ఆరు గొర్రెపోతులను కూడా కుక్కలు చంపిన విషయం అందరికీతెలిసిందే.. ఇప్పటికైనా మండల గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను అరికట్టి గ్రామ పశు సంపదను కాపాడవలసిందిగా ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## కల్లూరు లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్,సీపీ

కల్లూరు ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి గురువారం కల్లూరు మండలంలో పర్యటించారు. మండల పరిధి హనుమాతండా, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,కల్లూరు లోని కళాలివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులను తనిఖీలు చేశారు.సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.పిఎస్ కల్లూరు కలాలివాడ పిఎస్ తనిఖీ చేశారు.అనంతరం సుగర్ ఫ్యాక్టరీ దగ్గర ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ తనిఖీ చేసి అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్,తదితరులు పాల్గొన్నారు.



# పొంగులేటి ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి :**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ పర్యటన కు విచ్చేయుచుండగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో 40 కార్లతో భారీ ర్యాలీగా ఎదురెళ్లి ఘన స్వాగతం పలికారు అనంతరం పిండిప్రోలు జాతీయ రహదారి పక్కన ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి పక్కన నూతన అంగులతో ఏర్పాటుచేసిన సాయి మదీన ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్, కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్, పోట్ల కిరణ్, పొట్ల ప్రవీణ్, రావూరి యాకూబ్ రావు చామకూరి శ్రీనివాస్, షేక్ సలీం, కొలిచలం వెంకటేశ్వర్లు, పర్వతనేని నాగేశ్వరరావు, సూరబోయిన పవన్, కొమ్ము భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.